MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 06-10-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# ఒక్క చాన్స్ ప్లీజ్..!






## టికెట్ల కోసం ఆశావహుల ఆరాటం..
## నేతల చుట్టూ నిత్యం ప్రదక్షిణలు..
## అభ్యర్థిత్వం ఖరారు కోసం యత్నాలు..
## జిల్లాలో వేడెక్కిన స్థానిక సమరం..

ఎప్పట్నుంచో పార్టీని పట్టుకొని తిరుగుతున్న.. రాకరాక రిజర్వేషన్ సౌకర్యం కలిసొచ్చింది.. మన పార్టే అధికారంలో ఉంది.. టికెట్ ఖరారు చేస్తే నేను ప్రజాప్రతినిధిగా ఎన్నికవుత.. ప్లీజ్.. ఈ ఒక్కసారి అవకాశం ఇవ్వండి అన్నా' అంటూ ఆశావాహులు కొందరు స్థానిక ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. అన్నా.. ఒకేఒక్క చాన్స్ ఇవ్వండని, కచ్చితంగా గెలిచి చూపెడతామని నిత్యం నేతల ఇళ్లచుట్టూ తిరుగుతూ ప్రాధేయపడుతున్నారు.

2లో



# ట్రేడింగ్.. ట్రెండింగ్..!

## సైబర్ మోసాలపైనే సగం ఫిర్యాదులు

## ఆన్‌లైన్‌లో ప్రకటనలతో ఈజీగా దోపిడీ



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** సోషల్‌మీడియాలో విచ్చలవిడిగా ప్రకటనలు ఇస్తూ, సైబర్‌నేరగాళ్లు అమాయకులకు వల వేస్తూ మోసాలకు పాల్పడుతున్నారు. దీంతోనే ట్రేడింగ్ మోసాలు నేడు ట్రెండింగ్‌గా మారాయి. సోషల్‌మీడియానే కాదు.. సాధారణంగా ఉపయోగించే యాప్‌లు ఇతర వెబ్‌సైట్లలోనూ

మిగతా 5లో

# వైద్యుల సేవలు అభినందనీయం

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కోఠిలోని ఐఎంఏ భవనంలో బ్లడ్ బ్యాంకును ప్రారంభం



సుల్తాన్‌బజార్, అక్టోబర్ 5: వైద్యులు సమాజానికి వెన్నెముక వంటి వారని, పేద రోగులకు మానవత్వంతో సేవలు అందించడం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పేర్కొన్నారు. ఆదివారం




## పేదల పక్షాన నిలబడి తెలంగాణ జాగృతి అభివృద్ధికి కృషి : కప్పాటి పాండురంగారెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితని నగరంలోని జాగృతి ప్రదాన కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయం సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి తనను రంగారెడ్డి జిల్లా జాగృతి అధ్యక్షుడిగా నియమించనందుకు పూల బోకేను అందజేసి కృతజ్ఞతలు తెలియజేసారు. తనతో పాటు మహేశ్వరం నియోజకవర్గ జాగృతి ఇంచార్జీ నియమితులయిన అందుగుల సత్యనారాయణ, రంగారెడ్డి జిల్లా జాగృతి మహిళా అధ్యక్షురాలు బండారి లావణ్య, జాగృతి రాష్ట్ర కమిటీ సభ్యులు కోల శ్రీనివాస్, అర్చన సేనాపతి నాయకులు ఉండెల బాబురావు, సభావట్ గణేష్ నాయక్, రవి నాయక్ సుజాత అర్చన సేనాపతి తదితరులు కలిసిన వారిలో ఉన్నారు. అనంతరం పాండురంగా రెడ్డి మాట్లాడుతూ అధ్యక్షురాలు తనకు అప్పగించిన జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలను, సంస్థ నియమాలకు లోబడి తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా జాగృతి అభివృద్ధి కోసమే వినియోగించి ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడుతూ, పేదల పక్షాన నిలబడి పార్టీ, ప్రజల అభిమానాన్ని చూరగొనేలా కృషి వచేస్తాని తెలిపారు.


## డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తా : బోయపల్లి రాఘవేందర్ రెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** ఎఐసిసి కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్రెడ్డి తన సొంత నిధులతో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 4వ డివిజన్ శేషాద్రి నగర్ లో ఏర్పాటు చేసిన మాస్క్ లైట్లు ప్రారంభించారు. అనంతరం డివిజన్లో పర్యటిస్తూ కాలనీ సభ్యులతో డివిజన్లో మిగిలిపోయిన సీసీ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేస్తానని అలాగే కాలనిలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## పిట్లం పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**పిట్లం క్రైమ్ మిర్రర్:** కామారెడ్డి జిల్లా పిట్లం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా జరిగింది. 1993-1996 బ్యాచ్ చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విద్యాబుద్దులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించడం జరిగింది. 30 సంవత్సరాల తరువాత కలుసుకున్న స్నేహితు లందరూ వారి అనుభవాలను అందరితో పంచుకుని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు నారాయణ జూనియర్ అసిస్టెంట్ శివరాం,60 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# ఒక్క చాన్స్ ప్లీజ్..!

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదల కావడంతో పల్లెల్లో రాజకీయ సందడి నెలకొంది. కలిసొచ్చిన రిజర్వేషన్లతో ఆశావహులు పోటీకి సిద్ధమవుతున్నారు. తొలుత ప్రాదేశిక ఎన్నికలు జరగనుండగా.. వీటిని పార్టీ సింబల్తో నిర్వహించనున్నారు. దీంతో ప్రధాన రాజకీయ పార్టీల నుంచి టికెట్లు దక్కించుకునేందుకు ఆశావహులు తమ ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

**నేతలను ప్రసన్నం చేసుకునేందుకు..**

అధికార కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీచేసేందుకు ఆశావహులు స్థానిక ఎమ్మెల్యేలను ప్రసన్నం చేసుకుంటున్నారు. బీఆర్ఎస్ నుంచి టికెట్లు ఆశించేవా రు మాజీ ఎమ్మెల్యేల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా రు. బీజేపీ టికెట్లు ఖరారు చేసుకునేందుకు మాజీ ఎమ్మెల్యేలతోపాటు పార్టీ సీనియర్లతో నిత్యం సంప్రదింపులు జరుపుతున్నారు.

**ప్రధాన పార్టీలకు ప్రతిష్టాత్మకం..**

ప్రధాన పార్టీలు స్థానిక ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని గెలుపు గుర్రాల కోసం అన్వేషిస్తున్నాయి. జెడ్పీటీసీ, ఎంపీటీసీ, ఎంపీపీ స్థానాలను అత్యధికంగా గెలుచుకోవాలని కార్యాచరణ రూపొందిస్తున్నాయి. ఇందుకోసం ఆచీతూచీ వ్యవహరిస్తున్నాయి. ప్రతీ స్థానం నుంచి రెండు,మూడు పేర్లతో కూడిన జాబితా తీసుకుని ప్రజాదరణ ఉన్నవారిని ఎంపిక చేసేలా కసరత్తు చేస్తున్నాయి. బలాలు, బలహీనతలు,సామాజికవర్గాల మద్దతు, ఖర్చు భరించేస్థాయి, పరపతి గలవారు?.. ఇలా అన్ని కోణాల్లో ప్రధాన రాజకీయ పార్టీలు అన్నీ ఆరా తీస్తున్నాయి. వీటన్నింటినీ

**కమలంలో గెలిచే వారికే టికెట్లు..**

ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత ఉందని, దీనిని ఆసరాగా చేసుకుని బలమైన అభ్యర్థులను బరిలో నిలపాలని భారతీయ జనతా పార్టీ(బీజేపీ) యోచిస్తోంది. మెజార్టీ స్థానాల్లో పాగావేసి కమలం సత్తా చా టాలని ఉవ్విళ్లూరుతోంది. కమలం పార్టీలో నెలకొ న్న గ్రూపులు, వర్గాలకు తావులేకుండా గెలిచే వారికే టికెట్లు ఇవ్వాలని జిల్లా పార్టీ కార్యాలయంలో ఇటీవల నిర్వహించిన ఎన్నికల సన్నాహక సమావేశంలో నేతలు నిర్ణయించారు.

**మాజీ ఎమ్మెల్యేలు చెప్పిన వారికే..**

ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజాభిమానం చూరగొన్నామని, ఇదే ఊపుతో అత్యధిక స్థానా లు కై వసం చేసుకోవాలని కారు పార్టీ నేతలు భావిస్తున్నారు. బీఆర్ఎస్ అసెంబ్లీ ఇన్చార్జ్లు,మాజీ ఎమ్మెల్యేలే బీ-ఫారాలు ఇవ్వనున్న నేపథ్యంలో.. ఆ శావహులు వారిచుట్టే తిరుగుతున్నారు. కోర్టు తీర్పు అనంతరమే పేర్లు ప్రకటించాలని భావిస్తున్నారు. మొత్తంగా ప్రధాన పార్టీలు ఆశావహుల బలాబలాలపై క్షేత్రస్థాయిలో ఫీడ్బ్యాక్ తీసుకుంటుండం.. ఆశావహులు నేతలను ప్రసన్నం చేసుకోవడంలో నిమగ్నం కావడం రాజకీయాన్ని వేడెక్కిస్తున్నాయి.

క్రోడీకరించి వడపోత తర్వాతే అభ్యర్థిని ఎంపిక చేయాలని అన్ని పార్టీల నేతలు లక్ష్యంగా నిర్దేశించారు. స్థానిక ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్ అంశంపై హైకోర్టు తీర్పు అనంతరం అభ్యర్థుల ప్రకటన చేయాలని, అప్పటివరకు ఎవరికీ భరోసా ఇవ్వొద్దనే భావనలో ఉన్నారు.

**కమిటీలతో ఎంపిక.**

రాష్ట్రంలో అధికారం, జిల్లాలోని అన్ని అసెంబ్లీల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలే ఉన్నారు. స్థానిక ఎన్నికల్లోనూ అన్నిస్థానాల్లో హస్తం పాగా వేసేలా కాంగ్రెస్ నేతలు ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించడంతోపాటు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, జిల్లాలో క్లీన్స్వీప్ చేయాలని కసరత్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం సాయంత్రంలోగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకు ముగ్గురు చొప్పున ఆశావహులను ప్రతిపాదించి జిల్లా ఇన్చార్జి మంత్రికి నివేదించేలా జిల్లా కాంగ్రెస్ కమిటీలు కసరత్తు చేస్తున్నాయి. పీసీసీ నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా పార్టీ ఎమ్మెల్యేల సూచనలను పరిగణనలోకి తీసుకొని గెలిచే అవకాశం ఉన్నవారినే ప్రతిపాదించేలా ముందుకు సాగుతున్నారు.

# ఔటర్ రింగ్ రోడ్డుపై ఢీకోన్న కార్లు





**తప్పిన పెను ప్రమాదం..**

**గండిపేట(క్రైం మిర్రర్):** వేగంగా వెళ్తున్న కారు సడన్ బ్రేక్ వేయడంతో ఆరు కార్లు ఒకదానికి ఒకటి ఢీకొట్టిన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హిమాయత్సాగర్ ఔటర్ రింగ్ రోడ్డుపై వెళ్తున్న ఒక కారు సడన్గా బ్రేక్ వేసింది. దీంతో వెనక నుంచి వచ్చిన ఆరు కార్లు ఒకదానికి ఒకటి ఢీకోట్టుకున్నాయి. శంషాబాద్ నుంచి గచ్చిబౌలి వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. పాక్షికంగా ఆరు కార్లు దెబ్బతిన్నాయి. బెలూన్స్ ఓపెన్ కావడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదం జరిగిన సమయంలో కార్లల్లో ప్రయాణికులు ఉన్నారు. ఎవరికి ఎలాంటి సంఘటన చోటు చేసుకోలేదు. కార్లు ఢీకోనడంతో భారీగా రెండు కిలోమీటర్ల దూరం ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

# అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ మందుల ఈదయ్య సేవలు మరువలేనివి : ఏలూరి

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఈరోజు రామ్ లీలా ఫంక్షన్ హాల్ ఖమ్మం నందు బీసీ సంక్షేమ శాఖ మరియు పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ మందుల ఈదయ్య ఉద్యోగ విరమణ అభినందన సన్మాన మహోత్సవం టిహెచ్డబ్ల్యూఎస్ ఫోరం కార్యదర్శి నెల్లూరి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మరియు టి జి ఈ జెఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు ఇచ్చేశారు. ఈ సందర్భంగా ఏలూరి మాట్లాడుతూ సంకల్పం బలంగా ఉంటే మనకు ఏది అడ్డు రాదు అని, ఏదైనా సాధించవచ్చు అని ఈదయ్య ను చూస్తే అర్థమవుతుందని ఈదయ్య విద్యార్థి సంఘ నాయకుడిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించి, వార్డెన్ గా డివిజనల్ అధికారిగా విద్యార్థులకు విశేషమైన సేవలు అందించారని, ఉద్యోగ సంఘ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటూ, నేటి తరానికి ఆదర్శంగా నిలిచారని వారు చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిబిసిడిఓ శ్రీమతి గుడికందుల జ్యోతి మాట్లాడుతూ ఈదయ్య జిల్లా బిసి సంక్షేమ శాఖలో ఏ సమస్య వచ్చినా తన భుజస్కందాలపై వేసుకొని ఆ సమస్యను పరిష్కరించే వరకు నిద్రపోయేవారు కాదని, నాకు ప్రతి విషయంలో చేదోడు వాదోడుగా నిలిచారని అలాంటి వ్యక్తి ఈరోజు పదవి విరమణ చేయటం బాధగా ఉంది అని చెప్పారు. టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈదయ్య 35 సంవత్సరాల తన ఉద్యోగ జీవితంలో వేలాదిమంది విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దారని ఉద్యోగ సంఘం కార్యకలాపాల్లో చాలా చురుకుగా పాల్గొనే వారిని, అలాంటి వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని నేటితరం ఉద్యోగ సంఘ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొనాలని, ఉద్యోగ పదవీ విరమణ తర్వాత కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని చెప్పారు. తదనంతరం ఈదయ్య



దంపతులు ఒకరికొకరు పూలదండలు మార్చుకున్నారు వచ్చిన అతిథులు వీరికి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ, టిజీవో కార్యదర్శి మోదుగు వేలాద్రి టీఎన్జీవోస్ కార్యదర్శి కొనిదెన శ్రీనివాస్ జాయింట్ సెక్రెటరీ తాళ్లూరి శ్రీకాంత్, హాస్టల్ వెల్ఫేర్ ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, టీఎన్జీవోస్ ఖమ్మం నగర అధ్యక్షులు ప్రభాకరాచారి రఘునాథ పాలెం అధ్యక్షులు వీరయ్య, టి పి టి ఎఫ్ విజయ్, హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి విజయ్ కుమార్, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అధికారులు నరసయ్య గ్రేసమ్మ, ఏవో చంద్రశేఖర్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం కార్యదర్శి వెంకటరమణ, మాజీ అధ్యక్షులు కోటి లింగయ్య,కంభం తిరుపతిరావు,సీతారాములు, జడ్. రాందాస్, సుదర్శన్, యాస వెంకటేశ్వర్లు, కుమార్, జయరాజు జి వెంకటేశ్వర్లు, శంకర్రావు సురేందర్, వెంకటరెడ్డి సిహెచ్ లక్ష్మయ్య, జి బిక్షపతి పరకాల అజయ్, పిచ్చి రెడ్డి రాంబాబు క్రాంతి రణదేవ్ మట్టి గురుమూర్తి, నరేష్ బీసీ సంక్షేమ శాఖ వసతి గృహ సంక్షేమ అధికారులు పూర్వ విద్యార్థులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణం...!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్) :** జిల్ల కేంద్రంలో ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గసభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో ఆదివారం రోజు డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి శ్రీ. కారంగుల వసంత రావు, అల్ఇండియా అంబేద్కర్ యువజన సంఘము జగిత్యాల జిల్లా అధ్యక్షులు పూల మాలతో నివాళ్లు అర్పించి సేవలను స్మరించారు. అంబేద్కర్ గారు దేశానికి అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో వారి ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలని కార్యక్రమం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్నామని నల్ల శ్యామ్ తెలిపారు. అంబేద్కర్ గారు రాజ్యాంగం రాయకుంటే పీడిత వర్గాలు బానిసలుగా మిగిలిపోయేవారని అన్నారు. ఈ రోజు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే వారందరికీ అంబేద్కర్ గారు రాజ్యాంగంలో కల్పించిన ఓటు హక్కు ద్వారా మంచి నాయకులను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథి శ్రీ. కారంగుల వసంతరావు మాట్లాడుతూ... అంబేద్కర్ గారు భారత దేశానికి ప్రజాస్వామ్య వ్యవస్థ అనుకూలం అని రాజ్యాంగంలో అవకాశం కల్పించారు. తద్వారా ప్రజా ప్రతినిధులు గా అన్ని వర్గాలవారు ఎన్నిక కావచ్చని అన్నారు. పీడిత వర్గాలు, అణగారిన వర్గాలు పాలకులుగా మారితే తమ వర్గాలకు న్యాయం చేస్తారని అన్నారు. దళితుల అభివృద్ధికి %యాఎ, ర్ ంబఎ జూశ్రీఖఅ% చట్టం చేసి అమల్లో మాత్ర%శీ% తీవ్ర అన్యాయాన్ని చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం దళిత బందు ద్వారా కొన్ని కుటుంబలను ఆదుకుందని అనంతరం వచ్చిన ప్రస్తుత ప్రభుత్వం మంజూరైనా యూనిట్లను రద్దు చేయడం చట్టం విరుద్ధం అన్నారు. సబప్లేన్ నిధులు మల్లించడం రాజ్యాంగంను అపహాస్యం చేయడమే అని అన్నారు.



బీసీలను వర్గీకరణ అమలు ద్వారా ఎలా ఐతే ఐక్యత లేకుండా చేసారో దళితుల మధ్య విభజన చేసి ఐక్యతను దెబ్బ తీసారని విచారం వ్యక్తం చేశారు. %జుుఎం% రిజర్వేషన్స్ మాత్ర%శీ% ఇలాంటి వర్గీకరణ లేకుండా లాభం పొందుతున్నారని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో దళితులు జనరల్ స్థానాల్లో పోటీ చేయాలనీ పిలుపునిచ్చారు. ప్రతి ఆదివారం ఇట్టి కార్యక్రమం చేస్తున్న నల్ల శ్యామ్ ని అభినందించారు. కార్యక్రమంలో మద్దెల నారాయణ, కడమండ కమలాకర్, పులి గోవర్ధన్, చంక్ మహేష్, బైట్ల ప్రకాష్,నల్ల సురేష్, బొల్లం రమేష్, కడమండ వెంకటి, పల్లె రవి, రాగం రమేష్, బొంకటి రవి, బోట్ల రత్నం, దాసరి లచ్చయ్య, అనంతుల కాంతారావు, బొల్లం ప్రభాకర్, కయితీ శ్రీనివాస్, మద్దెల గోవర్ధన్, మద్దెల భాస్కర్ అంబేద్కర్ వాదులు పాల్గొన్నరు




# గంజాయి డ్రగ్స్ రహిత సమాజం కోసం బైక్ యాత్ర

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** గంజాయి డ్రగ్స్ రైతు సమాజం కోసం రాష్ట్రవ్యాప్తంగా జనచైతన్య బైక్ యాత్రలో భాగంగా ఆదివారం మండల పరిధిలోని మిర్యాల గ్రామంలోని వారసంతలో ప్రజలకు ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలు తీసుకోవడంలో జరిగే అనర్థాలను వివరించారు .యువత ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ప్రణాళిక బద్ధంగా కష్టపడే లక్ష్యాన్ని సాధించాలని తల్లిదండ్రులకు గురువులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు .యువతకు నో డ్రగ్స్ సేవ్ లైఫ్ అని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. జన చైతన్య బైక్ యాత్రలో భాగంగా దసరా సెలవుల్లో 2300 కిలోమీటర్లు పర్యటించి వివిధ జిల్లాలోని యువతను ప్రజలను జనచైతనం చేయడం జరిగిందని తెలిపారు.

# మైలార్‌దేవ్‌పల్లిలో మద్యం మత్తులో వ్యక్తి హల్‌చల్

### హైటెన్షన్ విద్యుత్ స్తంభం ఎక్కి హైడ్రామా


**గండిపేట(క్రైం మిర్రర్):** మద్యం మత్తులో ఓ వ్యక్తి హైటెన్షన్ విద్యుత్ స్తంభం ఎక్కి హల్‌చల్ సృష్టించాడు. ఆదివారం మధ్యాహ్నం మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన ఈ సంఘటన స్థానికంగా చర్చనీయంశంగా మారింది. వివరాల ప్రకారం లక్ష్మీగూడ వాంబే కాలనీకి చెందిన వేణు ఆదివారం ఉదయం తన పక్కింటి వారు తనను కొట్టారని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. వారి వద్ద నుంచి తనకు కావాల్సిన 1500లను వెంటనే ఇప్పించాలని కోరారు. వేణు మద్యం మత్తులో ఉండడంతో పోలీసులు అతడిని సముదాయించి కొంత సమయం ఇవ్వాలని కోరారు. అయితే వేణు వినిపించుకోకుండా పోలీస్‌స్టేషన్ పక్కనే ఉన్న హైటెన్షన్ విద్యుత్ స్తంభాన్ని ఎక్కి దూకేస్తానంటూ భయభ్రాంతులకు గురి చేశాడు. దీనిని గమనించి స్థానికులు, పోలీసులు విద్యుత్ సరఫరాను నిలిపి వేయించారు. అతడిని కిందకు దించేందుకు ముప్పుతిప్పలు పడ్డారు. పోలీసులు అతడిని సముదాయించి కిందకు దింపారు. ఈ ఘటనలో ఏర్పడిన ట్రాఫిక్‌ను పోలీసులు క్లీయర్ చేయించారు.



# బిజెపి సామాజిక సమరసత అభియాన్ అంతా భూటకం

- నర్సాపూర్ భారతీయ జనతా పార్టీలో కుల వివక్షత
- దళిత నేతలకు గుర్తింపు లేదనన్న ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి
- దసర పండుగకు ముందు దళితుల కాళ్ళు కడుగుతుంటే హౌరా అంటూ ముక్కున వేళ్ళు
- కులవివక్ష ను రూపు మపుతాము అంటుంటే దయ్యాలు వేదాలు వల్లించి నట్టు ఉంది
- 5 ఏళ్లుగా పార్టీకి సేవ చేస్తే తన ఆరోగ్యం బాగ లేనప్పుడు ఎవరూ పట్టించు కోలేదన్న కమలాకర్
- సనాతన ధర్మం లొ కుల వివక్ష లేదు హిందువులు అందరూ బంధువులన్న నేతలు ఎక్కడ
- తక్కువ కులమని పార్టీ కార్యమాలకు దూరంగా పెట్టి పెత్తందారుల ఇండ్లలో మీటింగులు
- యువ నాయకుణ్ణి కులవివక్ష కు గురి చేస్తూ అవమాన పరుస్తూ బయటకు వెళ్లేలా చేసిన బిజెపి
- మనస్తాపం తొ ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి గునుకుంట్ల కమలాకర్ రాజీనామా





**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 05:** బిజెపి సామాజిక సమరసత అభియాన్ అంతా భూటకమని సంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి గునుకుంట్ల కమలాకర్ రాజీనామా తొ తేలిపోయింది. బిజెపి పార్టీ వారు దసర పండుగకు ముందు దళితుల కాళ్ళు కడుగుతుంటే హౌరా అంటూ అందరూ ముక్కున వేళ్ళు వేసుకున్నారు. కులవివక్ష ను రూపు మపుతాము అంటుంటే దయ్యాలు వేదాలు వల్లించి నట్టు ఉందని అందరూ ఆశ్చర్యానికి గురయ్యారు. బిజెపి కి చెందిన ఎంపిలు, ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలు, సీనియర్లు మైకుల ముందుకు వచ్చి సనాతన ధర్మం లొ కుల వివక్ష లేదు హిందువులు అందరూ బంధువులని అంటుంటే విడ్డురంగా ఉంది. సనాతన ధర్మం తోనే కుల వివక్ష రూపు మపుతామని అంటుంటే ఆశ్చర్యం వేసింది. కానీ సొంత పార్టీ యువ నాయకుణ్ణి కులవివక్ష కు గురి చేస్తూ అవమాన పరుస్తూ బయటకు వెళ్లేలా చేసింది బిజెపి అగ్ర నాయకత్వం. మరి దీనికి ఏమని సమాధానం చెపుతారు. భారతీయ జనతా పార్టీలో కుల వివక్షత చూపుతూ తనను పార్టీ కార్యక్రమాలలో పాల్గొన నివ్వడంలేదని భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి గునుకుంట్ల కమలాకర్ మనస్తాపం తొ ఆ పార్టీకి రాజీనామా చేశారు. బీజేపీలో దళితులకు తగిన న్యాయం జరగడం లేదని, కుల వివక్షత ప్రబలంగా ఉందని ఆయన ఆరోపించారు. దళిత నాయకులు ఎంత కష్టపడినా వారికి గుర్తింపు లభించడం లేదని కమలాకర్ పేర్కొన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో గ్రూప్ రాజకీయాల వల్ల కార్యకర్తలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పార్టీకి ముందుగా వచ్చిన వారికి కాకుండా, కొత్తగా వచ్చిన వారికి స్థానిక సంస్థల ఎన్నికలలో అవకాశం ఇస్తున్నారని, వారికి ప్రాధాన్యత ఇస్తూ పార్టీ కార్యక్రమాలకు ఆహ్వానించకుండా తనను అవమానపరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఐదు సంవత్సరాలుగా జిల్లా కార్యదర్శిగా పని చేస్తున్నప్పటికీ, అనారోగ్యానికి గురైనప్పుడు పార్టీ నాయకులు ఎంపి రఘునందన్ రావు, మురళి యాదవ్, మల్లేష్ గౌడ్, నియోజకవర్గ మండల నాయకులు ఎవరూ పరామర్శించలేదని కమలాకర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఏ పార్టీలో చేరడం లేదని, తెలంగాణ ఉద్యమం నుండి విద్యార్థి దశ నుండి ఎన్నో ఉద్యమ కార్యక్రమాలు, పార్టీ కార్యక్రమాలు చేశానని, ప్రజాసేవ కోసమే ఉంటానని కమలాకర్ స్పష్టం చేశారు.



## రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి కి నివాళులు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి పార్థివ దేహాన్ని సందర్శించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసిన డీసీసీ ఉపాధ్యక్షులు జిల్లా సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు కందిమల్ల శిస్పాల్ రెడ్డి మరియు పెద్దకాపర్తి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నీలకంఠం లింగస్వామి రామన్నపేట కాంగ్రెస్ నాయకుడు నాగరాజు మరియు నాయకులు ఎర్రుల వెంకటేష్ నూతి తిర్మలేష్ పాల్గొన్నారు

## మతిస్థిమితం లేని వృద్ధుడి అదృశ్యం



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మతిస్థిమితం సరిగా లేని 75 సంవత్సరాల వృద్ధుడు ఇంటి నుండి బయటకు వెళ్లి అదృశ్యమైన ఘటన మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మీర్పేట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శంకర్ కుమార్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం మహబూబ్నగర్ జిల్లా రాచర్ల గ్రామానికి చెందిన నందిపేట వెంకటయ్య (75) తన కొడుకు మల్లేష్ తో అల్మాస్గూడ వినాయక హిల్స్లో నివసిస్తున్న ఇతడు ఈనెల 1న ఉదయం 11గంటల ప్రాంతంలో ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి చేరకపోవడంతో చుట్టుపక్కల వెతికిన ఆచూకీ లభ్యం కాకపోవడంతో మల్లేష్ ఫిర్యాదుతో దర్యాప్తు చేపడుతున్నట్లు, ఆచూకీ తెలిసిన వారు మీర్పేట్ పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలని తెలిపారు.

## ట్విటర్ పోస్టుకి స్పందించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



**గండిపేట(క్రైం మిర్రర్):** బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1వ డివిజన్ సాయివాల్మీకి నగర్ కాలనీ వాసులు సమస్యలను ట్విటర్ వేదికగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కి ట్యాగ్ చేశారు. విషయం తెలుసుకున్న నాయకుడు హరీష్‌గౌడ్ చొరవతో కాలనీ వాసులు శనివారం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను కలిశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వెంటనే కమిషనర్‌కు ఫోన్ చేసి వీలైనంత త్వరగా వారి రోడ్ల సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ట్వీట్ చేసిన రెండు రోజుల్లోనే స్పందించి వారి సమస్యలను పరిష్కరించినందుకు ఎమ్మెల్యేకు వారు కృతజ్ఞతలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు. అభివృద్ధి లక్ష్యంగా ముందుకెళ్లామని తెలియజేస్తూ సమస్య తమ దృష్టికి సోషల్ మీడియా వేదిక ద్వారా వచ్చిన కూడా అభివృద్ధి విషయంలో రాజీ పడేది లేదని ఆయన తెలిపారు. ఇది వరకే 100 కోట్లకు పైగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి దాదాపు 90 శాతం పనులు పూర్తి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు హరీష్‌గౌడ్, కాలనీ ప్రెసిడెంట్ కరుణాకర్‌రెడ్డి, బాలాజీ, లోకేష్, రాజశేఖర్‌గౌడ్, సూర్యప్రకాష్, రాకేష్, అనిల్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో రజకులు పోటీ చేయాలన్న ముత్యాల నర్సింగరావు

- తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి
- అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు టిక్కెట్లు ఇవ్వాలన్న మడివాల కృష్ణ




**కాచిగూడ అక్టోబర్ 05(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్రంలో వివిధ ప్రధాన పార్టీల్లో కార్యకర్తలుగా పనిచేసే రజక నాయకులు మీమీ పార్టీలో టికెట్లతో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలని ముత్యాల నర్సింగరావు కోరారు. హైదరాబాద్ కాచిగూడ తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక అధ్యక్షతన ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నారాయణపేట జిల్లా గౌరవ అధ్యక్షులు మడివాల కృష్ణ మాట్లాడుతూ బీసీ 42 శాతం రిజర్వేషన్ ను అమలు చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కోరారు. రజక నాయకులు జడ్పీటీసీ, ఎంపిటిసి, సర్పంచ్, వార్డు మెంబర్లుగా మీమీ పార్టీల టికెట్లతో పోటీ చేయాలని లేని పక్షంలో ఇండిపెండెంట్ లుగా పోటీ చేసి గెలిచి మన సత్తా చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు కేతూరి శివన్న, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.నాగరాజు , ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సి. సతీష్ కుమార్, పట్టణ గౌరవ అధ్యక్షులు యాదేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఆటో కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**నూతనకల్(క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన ఆటో కార్మికుడు కూసు నాగరాజు ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. ఆటో ద్వారా కుటుంబాన్ని పోషిస్తున్న కుటుంబ పెద్దను కోల్పోవడంతో కుటుంబ సభ్యులకు గ్రామ ఆటో యూనియన్ నాయకులు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ కుటుంబానికి మేమున్నామంటూ మనోధైర్యం ఇస్తూ 20000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం అందజేశారు. ఈ కార్యక్రమంలో శిల్పకుంట్ల ఆటో యూనియన్ సభ్యులంతా పాల్గొన్నారు .

## బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రామచంద్ర రావును కలిసిన పిఎన్ పిఎస్ అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్



**క్రైం మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ఘనపూర్ రాఘవేందర్ గౌడ్ ఆదివారం తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ రామచంద్ర రావును హైదరాబాద్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## బాల్య మిత్రుడికి ఆర్థిక చేయుత

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1994-95 విద్యా సంవత్సరంలో పదవ తరగతి కలిసి చదువుకున్న బాల్ మిత్రుడు కుల్కచర్ల గ్రామానికి చెందిన బైరం ఉషయ్య అనారోగ్యానికి గురి అయ్యాడు.ఈ విషయం తెలుసుకున్న బాల్య మిత్రులు ఆదివారం ఆయన ఇంటికి వెళ్లి పరమాశించి 20వేల ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కృష్ణాజి, మహబూబ్ ఆలీ, భీమయ్య, మధు, చంద్రశేఖర్, నీలయ్య, ఆంజనేయులు, జలాల్, ఉస్మాన్ అలీ, కేశవులు, నర్సింలు, ఆంజనేయులు, కృష్ణారెడ్డి, రాజ వర్ధన్ రెడ్డి, నారాయణ, సీనయ్య, విజయ్, తుప్పలి ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.



# వైద్యుల సేవలు అభినందనీయం



కోఠిలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర శాఖ భవనంలో నెలకొల్పిన బ్లడ్ బ్యాంకును ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభావేదికపై ఈనెల 10న నిర్వహిస్తున్న మానసిక రోగుల ఆరోగ్య శిబిరం సదస్సు వాల్‌పోస్టర్‌ను అతిథులతో కలిసి గవర్నర్ ఆవిష్కరించారు.

**డాక్టర్ బీసీ రాయ్‌ని స్ఫూర్తిగా తీసుకోవాలి..**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా రెడ్‌క్రాస్ సొసైటీ పేద రోగులకు అందిస్తున్న సేవలను అభినందించారు. ప్రముఖ వైద్యుడు డాక్టర్ బీసీ రాయ్‌ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని పేద రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని అన్నారు. ఈ సంధర్భంగా ఐఎంఏ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దిలీప్ భానుశాలి బ్లడ్ బ్యాంక్ అ భివృద్ధి నిమిత్తం 10 లక్షల రూపాయల చెక్కును గవర్నర్ చేతుల మీదుగా ఐఎంఏ తెలంగాణ ప్రతినిధులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డాక్టర్ దువ్వూరి ద్వారకనాథ్ రెడ్డి, కార్యదర్శి డాక్టర్ వి అశోక్, కోశాధికారి డాక్టర్ టీ దయాల్ సింగ్,ప్రెసిడెంట్ ఎలెక్ట్ డాక్టర్ కిషన్, ఐఎంఏ సభ్యులు డాక్టర్ కాళీ ప్రసాద్ రావు, డాక్టర్ కృష్ణారెడ్డి, డాక్టర్ పీఆర్ సాయికుమార్, డాక్టర్ గట్టు శ్రీనివాసులు, డాక్టర్ రాజేందర్ కుమార్, డాక్టర్ తపాడియా, డాక్టర్ సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# ట్రేడింగ్.. ట్రెండింగ్..!

(మొదటి పేజీ తరువాయి)

ట్రేడింగ్ ప్రకటనలు ఇస్తున్నారు. ఈ ట్రేడింగ్‌లో ఏఐని కూడా ఉపయోగిస్తున్నట్లు పోలీసులు పేర్కొంటున్నారునేడు వెబ్‌లో ప్రకటనలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. ప్రకటనలపై రూ.లక్ష పెట్టుబడి పెడితే, వాటిని నమ్మిన అమాయకుల నుంచి రూ.కోట్లు కొట్టేస్తూ సైబర్‌నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారు. ట్రేడింగ్, క్రిప్టో కరెన్సీ ట్రేడింగ్‌లలో పెట్టుబడులు పెడితే భారీ లాభాలొస్తాయంటూ ఎక్కువగా ఈ ప్రకటనలు ఇస్తున్నారు. ఫేస్‌బుక్, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, థ్రెడ్‌తోపాటు వివిధ రకాల సేవలు అందించే యాప్‌లు, వెబ్‌సైట్లలో ట్రేడింగ్‌కు సంబంధించిన రోజుకో కొత్త ప్రకటన దర్శనమిస్తోంది. గూగుల్, ఫేస్‌బుక్ యాడ్ ప్రమోషన్లతోపాటు ఇతర ప్రముఖ సర్చ్ ఇంజన్లు, పేరున్న వెబ్‌సైట్లలో సైబర్‌నేరగాళ్లు వివిధ రకాలైన ప్రకటనలు ఇస్తున్నారు. ఈ ప్రకటనలు ఆకర్షణీయంగా ఉంటూ ఈజీగా అమాయకులను నమ్మించే విధంగా ఉంటున్నాయి. సోషల్‌మీడియాలో ప్రకటనలు, ఏఐని కూడా ఉపయోగిస్తూ ప్రముఖుల వీడియోలతో పోస్టులు పెడుతున్నారు. ఈ ప్రకటనలు చూసి చదువుకున్న అమాయకులను సైబర్‌నేరగాళ్లు ఈజీగా బోల్తా కొట్టిస్తున్నారు. ప్రతిరోజూ సైబర్‌నేరగాళ్ల చేతికి చిక్కుతూ రూ.కోట్లు పోగొట్టుకుంటున్న వారిలో చాలామంది సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలతోను ఆకర్షితులవుతూ మోసపోతున్నారు. సైబర్‌క్రైమ్ పోలీస్‌స్టేషన్‌కు వస్తున్న ఫిర్యాదులలో రోజు సగం వరకు ట్రేడింగ్‌లో మోసపోయిన బాధితుల కేసులే ఉంటున్నాయి. గేమింగ్ యాప్‌లను ప్రమోట్ చేసినట్లే కొందరు ట్రేడింగ్ వ్యాపారాలను కూడా ప్రమోట్ చేస్తున్నారు. ఇదంతా సైబర్‌నేరగాళ్లు పక్కా ప్లాన్‌తో చేస్తున్న మోసాలు. ట్రేడింగ్ అంటే ఎంతో కొంత అవగాహన ఉన్న వాళ్లు, ఇలాంటి ప్రకటనలు చూడడం, మార్ఫింగ్ వీడియోలు వినడంతో

# మచ్చలేని నాయకుడు మాజీ మంత్రి క్రీ.శే. వెంకటస్వామి

**మాల మహానాడు వికారాబాద్ జిల్లా అధ్యక్షులు బి వెంకటేష్**

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలంగాణ ప్రాంతం నుంచి కాంగ్రెస్ పార్టీలో ఎదురులేని నాయకుడు మచ్చలేని నాయకుడు మాజీ కేంద్ర మంత్రి వర్యులు కీర్తిశేషులు వివేక్ వెంకటస్వామి(కాక) అని మాల మహానాడు వికారాబాద్ జిల్లా అధ్యక్షులు బి వెంకటేష్ సూచించారు.వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలో గడ్డం వివేక్ వెంకటస్వామి ( కాక ) 96 వ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన బడుగు బలహీన వర్గాల కోసం పేద ప్రజల అభివృద్ధి కోసం అయన ఎంత కృషి చేశాడని అదే విదంగా తెలంగాణ కోసం కేంద్రంలో ఉంటూ కూడా అందరిని ఒప్పించి తెలంగాణ రావడానికి ముఖ్య పాత్ర పోషి%శీ%చారని,యావత్ తెలుగు ప్రజల్లో మచ్చలేని నాయకులుగా ఉన్నారని పలువురు నాయకులు గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ



నాయకులు కుల్కచర్ల పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు, చౌడపూర్ మండల ఎస్టి సెల్ అధ్యక్షులు నర్సింహా నాయక్, కొకటం.శివ శంకర్,శివ రామ్ నాయక్,ఉమాపతి రెడ్డి,పుట్ట యాదయ్య,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం,చెవ్వా యాదయ్య. సన్నాసి కృష్ణయ్య.పరిగి రాములు. యూత్ మండల అధ్యక్షులు బి.రాము,గోపాల్,మణికంఠ,బోయిని బాలరాజ్,నర్సిములు,బొర్ర రమేష్,మల్లయ్య,బాలరాజ్,బొర్ర శ్రీను బొర్ర మల్లేష్, అంజయ్య,సింగరామోని శ్రీను,నరేష్,సైదుపల్లి,అంజయ్య, పరిగి, అంజనయ్య, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.